
EYEWITNESS REPORT
A RAZOR BLADE IN CHUTNEY!
Food Safety Under Question at Telangana Secretariat Canteen
HYDERABAD, NOVEMBER 19: An incident at the Aathithyam — Dr. B.R. Ambedkar Telangana Secretariat Employees' Canteen has raised serious questions about food safety and hygiene standards at the state's highest administrative premises.
A sharp metallic, razor-blade-like object was found in a serving of chutney while employees were having their meal. Having personally witnessed the incident, I consider it a matter that demands immediate attention.
WHERE DID THE SYSTEM FAIL?
How did a sharp metallic object enter the food?
Were proper kitchen hygiene protocols followed?
Who is responsible for supervising the canteen?
Are periodic food safety inspections being conducted?
What measures will be introduced to prevent such an incident in future?
Food Safety Is a Fundamental Right, Not a Privilege!
ACCOUNTABILITY MUST BEGIN WITH AN INVESTIGATION
The Secretariat administration and the Food Safety Department must conduct a comprehensive inquiry, fix responsibility and ensure corrective measures.
THE LARGER QUESTION
If basic food safety cannot be assured in the state's highest administrative office, it raises a legitimate question about the governance standards and employee welfare.
— S.A. SABEER, Senior Journalist & Political Analyst

తెహెలా 1
ప్రతి వార్త సంచలనం


స్వర్ణగిరి
శ్రీ వంకటేశ్వర స్వామి దేవస్థానం
స్వర్ణగిరి క్షేత్ర దర్శనం - మహాపాప వినాశనం!
మానేపల్లి హిల్స్, భువనగిరి, తెలంగాణ - 508116
MONDAY TO FRIDAY
MORNING 8:00 AM TO AFTERNOON 1:30 PM
AFTERNOON 2:30 PM TO EVENING 9:00 PM
DARSHANAM TIMINGS
1:30 PM TO 2:30 PM
DARSHANAM CLOSED
SATURDAY & SUNDAY
MORNING 8:00 AM TO EVENING 9:00 PM
www.swarnagiritemple.com | 9099 9099 17

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 285 శుక్రవారం 20 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

పొదుపు, ఆర్థికక్రమశిక్షణ తప్పనిసరి : ప్రధాని మోదీ



ప్రస్తుత తరుణంలో ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ గురువారం తెలిపారు. ఇష్టారీతిన కాలం గడపడం భారతీయ సంస్కృతి కాదని చెప్పారు.

2

ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం..

వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్

'సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యం.. వ్యవసాయరంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం అందించిన ఇందిరాగాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానోత్సవంలో సీఎం మాట్లాడారు.



ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం.. వ్యవసాయ రంగంలో కృషి చేసిన ఐదుగురు ప్రముఖులకు ఇందిరాగాంధీ కృషి రత్న పురస్కారాలను ప్రదానం చేసింది. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి. శిఖామణి, పాత్రికేయుడు దిలీప్ రెడ్డి, గిరిజన రైతు లోనావత్ శాంతాబాయి, సేంద్రీయ రైతు కె. లావణ్యలను ఈ అవార్డులు వరించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని సీఎం అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.. దీని కోసం ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు.

మిగతా 2లో..

భిన్న మార్గంలో వెళ్తున్నాం.. అమెరికా, చైనా, రష్యా అధినేతలు



2

చైనాలోని షెంజెన్లో అమెరికా, రష్యా, చైనా దేశాల అధినేతలు ట్రంప్, పుతిన్, జిన్ పింగ్ సమావేశమయ్యారు. సుమారు గంటకుపైగా సాగిన ఈ త్రైపాక్షిక భేటీలో ప్రపంచ శాంతి, స్థిరత్వం సహా తదితర అంశాలపై చర్చించారు. ఆయా దేశాల మధ్య విభేదాలున్నప్పటికీ.. సమస్యల పరిష్కారానికి చర్చలే ఏకైక మార్గమని, వీటిని కొనసాగించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం: కేటీఆర్

బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష

బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ మాటలే నిజమవుతున్నాయన్నారు. ఓట్ల కోసం తామెప్పుడూ అబద్ధాలు చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. (గురువారం) భూపాలపల్లి నియోజకవర్గం నుంచి కేటీఆర్ సమక్షంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ మాటలే నిజమవుతున్నాయన్నారు.

2



తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల.. ఫిబ్రవరి 24 నుంచి ఫస్టియర్ పరీక్షలు



2

తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల తాత్కాలిక షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 24 నుంచి మార్చి 20 వరకు కొనసాగనున్న థియరీ పరీక్షలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయం

జనవరి 20 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్నల్ అసెస్‌మెంట్, ప్రాక్టికల్స్

ఒకేషనల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తింపు


ప్రజా పాలన ప్రగతి బాట
తేది: 19-11-2026 సిద్దిపేట జిల్లా

సిద్దిపేటకు రూ.544 కోట్లతో అభివృద్ధి.. నూతన పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన

సిద్దిపేట జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటించి రూ.544.11 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లాలో విద్య, రెవెన్యూ, విద్యుత్ రంగాలతో పాటు మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఈ నిధులను కేటాయించారు.

రూ.451.13 కోట్లతో నూతన పనులకు శంకుస్థాపన..

జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు, పరిపాలనా సౌలభ్యం కోసం రూ.451.13 కోట్లతో చేపట్టనున్న ఈ కింది పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

2

క్రమశిక్షణ విషయంలో నాయకులందరికీ ఒకే నిబంధనలు ఉంటాయన్న మహేశ్ గౌడ్

కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపణ

ఎస్ఎల్బీసీ, పాలమూరు ప్రాజెక్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శ



2

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను పార్టీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది: మహేశ్ గౌడ్

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ పరంగా అందరూ సమానమేనని, నేతలు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సొంత పార్టీ తీరుపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సదరు ఎమ్మెల్యేల ప్రకటనలను పార్టీ అధిష్ఠానం నిశితంగా గమనిస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణకు త్వరలో రానున్న కొత్త పార్టీ ఇన్‌ఛార్జ్ ఈ పరిణామాలను సమగ్రంగా పరిశీలిస్తారని చెప్పారు.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం



2

భిన్న మార్గంలో వెళ్తున్నాం.. అమెరికా, చైనా, రష్యా అధినేతలు

మూడు దేశాల మధ్య జరిగే చర్చలు ఏదో ఒక ఎంపిక మాదిరిగా ఉండకూడదని, ఇలాంటివి తప్పనిసరిగా జరగాల్సిన అవసరం ఉందని జిన్ పింగ్ పేర్కొన్నారు. మానవాళి మొత్తం ఒకే గ్రామంలో నివసిస్తోందని, ఒకరితో ఒకరు అనుసంధానమై ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజంపై ఈ దేశాలకు ప్రత్యేక బాధ్యత ఉందని చెప్పారు. రష్యా, చైనా, అమెరికాల మధ్య సహకారం అంతర్జాతీయ భద్రత, స్థిరత్వాన్ని బలోపేతం చేస్తుందని పుతిన్ అభిప్రాయపడ్డారు. అయితే, ఈ మూడు దేశాలు నిర్మాణాత్మకంగా కలిసి పనిచేస్తేనే అది సాధ్యమన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం సహా ప్రాంతీయ సంఘర్షణల పరిష్కారానికి సంబంధించి మన దేశాలకు ఒకేవిధమైన ఆలోచనలు ఉన్నాయని అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వానికి ఎంతో సహకారం అందించగలమని అన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..

సాగునీటి సౌకర్యాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి.. రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని సీఎం పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఇందిరాగాంధీ హయాంలో వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి గురించి సీఎం వివరించారు. ఆమె హయాంలోనే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్లు రూపుదిద్దుకున్నాయని సీఎం తెలిపారు. కాగా.. ఇందిరా హయాంలో జరిగిన వ్యవసాయాభివృద్ధిని వివరించే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను పార్టీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది: మహేశ్ గౌడ్

కాంగ్రెస్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని, దేనికైనా సరైన సమయం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో కొండా సురేఖ వ్యవహారంలోనూ చర్యలకు ముందు పలు అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి విషయంలో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అంగీకరించిందని, ఇప్పుడు కేంద్ర బలగాలు డ్యామ్‌ల వద్ద ఉండటానికి ఆ నిర్ణయాలే కారణమని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణకు కీలకమైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పదేళ్లపాటు పక్కన పెట్టారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో సుమారు రూ. 1.84 లక్షల కోట్ల ప్రజాధనం వృథా అయిందని ఆరోపిస్తూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన 70 శాతం వాటా కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని ఆయన తెలిపారు. అంతకుముందు, హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి మహేశ్ కుమార్ గౌడ్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దేశ సమగ్రతకు, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయాల సాధనలో భాగంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది" అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.

పొదుపు, ఆర్థికక్రమశిక్షణ తప్పనిసరి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీలో గురువారం జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. గత కొన్నేళ్లల్లో ఎంతో మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. ప్రజలు పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే మళ్లీ పేదరికంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

2011 నుంచి 2023 మధ్య కాలంలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భం జాతీయస్థాయి వేడుకలకు అర్హమైనదని వ్యాఖ్యానించారు. పేదరికాన్ని తగ్గించడమనేది భారత్ ఎదుర్కొంటున్న సవాలులో ఓ భాగం మాత్రమే అని ప్రధాని అభిప్రాయపడ్డారు.

వీరంతా మళ్లీ పేదరికంలోకి జారిపోకుండా మరింత కృషి జరగాల్సి ఉందని చెప్పారు.

2014లో పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో తాను చేసిన ప్రసంగాన్ని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పేదల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అంకితమైందని తాను అప్పట్లో అన్నానని తెలిపారు.

ఈ దిశగా తీసుకున్న చర్యలు దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాయని చెప్పారు.

డ్రగ్స్ పీడ వదిలించాలి..

ఈ సమావేశంలో డ్రగ్స్ సమస్య, అంతర్గత భద్రతకు సంబంధించి అంశాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డ్రగ్స్ సమస్య గురించి మాట్లాడే సమయంలో ప్రధాని మోదీ భావోద్వేగానికి గురైనట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ఈ సమస్యను మూలాల నుంచి తుడిచిపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇందుకోసం సమిష్టి కృషి అవసరమని అన్నారు. నక్సలిజం విషయంలో నిర్లక్ష్యం వద్దని కూడా సహచర మంత్రులు, అధికారులను ప్రధాని అప్రమత్తం చేశారు.

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం: కేటీఆర్

ఓట్ల కోసం తామెప్పుడూ అబద్ధాలు చెప్పలేదన్నారు. కాంగ్రెస్‌ను వాళ్ల ఎమ్మెల్యేలే తిడుతున్నారని.. అవినీతి ప్రభుత్వమని వాళ్లే చెప్తున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చినప్పుడు ఐదు మెడికల్ కాలేజీలు ఉండేవని.. కేసీఆర్ హయాంలో 32 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యాక్టింగ్‌లో కమలహాసన్‌ను మించిపోయారంటూ మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తానంటూ భట్టి విక్రమార్క అఫిడవిట్‌తో హనుమాన్ గుడిలో ప్రమాణం చేశారన్నారు. క్రెడిట్ కార్డు లాంటిది భద్రంగా పెట్టుకోవాలని.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పార్టీకి కాంగ్రెస్, బీజేపీ బానిసలంటూ దుయ్యబట్టారు.

మేడిగడ్డను కాంగ్రెస్ వాళ్లే బాంబులతో పేల్చేశారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులకు ఇంజినీర్లు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మూడేళ్ల నుంచి రెండు పిల్లర్లు రిపేర్ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. వరద వచ్చి మొత్తం మేడిగడ్డ కొట్టుకుపోవాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రూ.400 కోట్లతో పూర్తయ్యే మేడిగడ్డ రిపేర్ల కోసం.. రూ.4 వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. మూడేళ్లలో 4.70 లక్షల పెన్షన్లు తొలగించారన్నారు. ఇప్పుడు కొత్తగా 4.65 లక్షల పెన్షన్లు ఇస్తున్నారని.. కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌వి డ్రామాలు అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిద్దిపేటకు రూ.544 కోట్లతో అభివృద్ధి.. నూతన పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు: సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో (మొత్తం రూ.400 కోట్లు) రెండు అంతర్జాతీయ ప్రమాణాల రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం.

ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులు: జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.15.44 కోట్లు.

తహసీల్దార్ కార్యాలయాలు: ఆరు నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.13.50 కోట్లు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్: దౌల్తాబాద్ మండలంలో రూ.7.80 కోట్లు, చిన్నకోడూరు మండలంలో రూ.7.50 కోట్ల వ్యయంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం.

విద్యుత్ సబ్‌స్టేషన్లు: జనగామ నియోజకవర్గంలో మూడు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.6.89 కోట్లు.

రూ.92.98 కోట్లతో పూర్తయిన పనుల ప్రారంభోత్సవం

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న రూ.92.98 కోట్ల విలువైన ప్రాజెక్టులను సీఎం ప్రారంభించారు. వాటి వివరాలు:

విద్యుత్ సబ్‌స్టేషన్లు: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్‌స్టేషన్లు.

కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి: భక్తుల సౌకర్యార్థం రూ.14.35 కోట్లతో నిర్మించిన ఆలయ సత్రం, రూ.12 కోట్లతో నిర్మించిన క్యూ కాంప్లెక్స్.

గ్రామ సంఘాల భవనాలు: మహిళా సంఘాల బలోపేతం కోసం రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ సంఘాల భవనాలు.

కేజీబీవీ భవనం: రాయపోల్ మండలంలో రూ.3.87 కోట్లతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (ఖ+దీఎ) భవనం.

విద్యుత్ డివిజన్ కార్యాలయం: గజ్వేల్‌లో రూ.1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ డివిజన్ కార్యాలయం.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ, సమాచార శాఖ), దామోదర రాజనర్సింహా (ఆరోగ్య శాఖ), గడ్డం వివేక్ వెంకటస్వామి (గనులు, కార్మిక ఉపాధి కల్పన ఉ జిల్లా ఇన్‌చార్జి మంత్రి), పొన్నం ప్రభాకర్ (రవాణా, బీసీ సంక్షేమ శాఖ) పాల్గొన్నారు. వీరితో పాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకటస్వామి (బెల్లంపల్లి), మేడిపెల్లి సత్యం (చొప్పదండి), ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ తదితరులు హాజరయ్యారు.

ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని, 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమాన్ని కూడా అధికారికంగా ప్రారంభించారు.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల.. ఫిబ్రవరి 24 నుంచి ఫస్టియర్ పరీక్షలు

తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన కీలక ప్రక్రియ ప్రారంభమైంది. రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారికంగా ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన జనరల్, ఒకేషనల్ విభాగాల పరీక్షల తేదీలను బోర్డు కార్యదర్శి కె.ఆర్. అభిలాష్ అభినవ్ వెల్లడించారు. ఈ షెడ్యూల్ ప్రకారం థియరీ పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమై మార్చి 20 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. థియరీ కంటే ముందే ప్రాక్టికల్ పరీక్షల ప్రక్రియ పూర్తవుతుంది.

అసెస్‌మెంట్ మరియు ప్రాక్టికల్ పరీక్షల వివరాలు: 20-01-2027 నుంచి 25-01-2027 వరకు: ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ పరీక్షలు 27-01-2027 (బుధవారం): ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష (ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు) 29-01-2027 (శుక్రవారం): ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష (ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు) 29-01-2027 (శుక్రవారం): ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ 30-01-2027 (శనివారం): సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ 01-02-2027 నుంచి 10-02-2027 వరకు: ఇంటర్ సెకండ్ ఇయర్ సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ (ఆదివారాలతో సహా రోజూ రెండు సెషన్లలో - ఉదయం 9.00 నుంచి 12.00 వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 వరకు)

సంపాదకీయం

అశాంత ప్రపంచంలో మనమే ప్రశాంతం!



'ఫ్రాన్స్ ప్రజల్లాగా నిరసన చేయలేమనా...?' శీర్షికతో ఏపీ శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య రాసిన వ్యాసం (ఆంధ్రజ్యోతి 11.11.2026) చదివిన తరువాత-- వారి దృష్టిలో ప్రజాచైతన్యం అంటే నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి విధ్వంసం సృష్టించడం, ప్రభుత్వ ఆస్తుల్ని తగులబెట్టడం, పోలీసులపైకి రాళ్లు రువ్వడం... ఇదేనేమో అనిపించింది! ఎందుకంటే ఐరోపాలోని ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అల్బేనియా, బెల్జియం, జర్మనీ, స్విట్జర్లాండ్ తదితర దేశాలలో ఈ మధ్య జరుగుతున్నది ఇదే! అక్కడ జరుగుతున్న ఆందోళనలకు కారణం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, ప్రభుత్వ అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, ధరాభారాలు, ఆరోగ్యమూ విద్య, సామాజిక రంగాల్లో సబ్సిడీలను కుదించాలన్న ఆయా ప్రభుత్వాల నిర్ణయాలూ కావచ్చు, లేదా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నట్టు ఆ దేశాల్లో చొరబడి అక్రమంగా నివసిస్తున్న అక్రమ వలసదారులు కావచ్చు. కారణం ఏదైనా అక్కడి ప్రజలు ఎంచుకున్న పోరాట విధానం మాత్రం సరైనది కాదు. ఆ పోరాటాలను చూసి మన దేశ ప్రజలు నేర్చుకోవాల్సిందీ ఏమీ లేదు. ఈ మధ్య కాలంలో మన దేశంలో కూడా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా అనేక ఉద్యమాలు, రాజకీయ ఉనికి కోసం కొన్ని పార్టీల పోరాటాలు జరిగాయి. వాటి వలన ప్రభుత్వ వాహనాలు దహనం అవ్వడం, పోలీసులూ నిరసనకారులూ తీవ్ర గాయాలపాలవడం తెలిసిందే. అయితే ఆ ఆందోళనల వలన సాధించిన ఫలితం ఏమిటని ప్రశ్నించుకుంటే సమాధానం శూన్యం. ఈ ప్రమాదాలను ముందుగానే గ్రహించిన మన రాజ్యాంగ నిర్మాతలు 'మన సామాజిక, ఆర్థిక లక్ష్యాలు సాధించడానికి రాజ్యాంగబద్ధ పద్ధతులకు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలి' అని సూచించారు. హింసాయుత పద్ధతులతో పాటు పౌర ఉల్లంఘన, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి ప్రక్రియలను పూర్తిగా విడిచిపెట్టాలని హెచ్చరించారు. అయినప్పటికీ ఈనాటికీ కొందరు ఇదే మార్గంలో వెళ్లడం బాధాకరం. కాకపోతే ఈ తరహా ఆందోళనలు దేశవ్యాప్తం కాకుండా ఉండటంలో అటు కేంద్ర ప్రభుత్వమూ, ఇటు దేశ ప్రజలూ చూపిన చొరవనూ, సంయమనాన్ని అభినందించాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు, అంతర్యుద్ధాలు, హక్కుల పోరాటాలు, మత ఘర్షణలు జరుగుతున్న ఈ రోజుల్లో... 140 కోట్ల జనాభా, 22 అధికార భాషలు, 8 మతాలు, వేల కులాలు ఉండి కూడా భారతదేశం ఒక్క దేశంగా నిలబడటం నిజంగా అద్భుతమే. నిజానికి మన దేశానికి కొన్ని శతాబ్దాలుగా శాంతి మార్గంలో పోరాటాలు చేసి, గొప్ప విజయాలు సాధించిన అనుభవం ఉంది. భారతదేశం ప్రశాంతంగా ఉండటానికి ఇంకొక ముఖ్య కారణం-- భారతదేశ వ్యవస్థ అందరినీ కలుపుకుని వెళ్తుంది కాబట్టి. అలాగని సమస్యలు లేవని కాదు. కులం/మతం పేరుతో ప్రజల్లో విభజనలు, నిరుద్యోగ యువతలో అసంతృప్తి... అయితే ఇవేవీ కొత్తగా పుట్టుకొచ్చిన ప్రమాదాలు కావు. ఏనాటినుంచో ఉన్నవే. వీటన్నిటినీ ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ మన సమాజం ఐక్యతగా ముందుకుపోతూనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకర పరిస్థితులు ఉన్నా కూడా ఈ పదేళ్లలో మన దేశం అన్ని రంగాల్లోనూ సాధించిన ప్రగతి మామూలు విషయం కాదు. ఈ దశాబ్దకాలంలో 'పేద దేశం' అనే ముద్ర నుంచి 'ప్రపంచాన్ని నడిపించే దేశం' అనే స్థాయికి మన దేశం ఎదగడం నిజంగా మనందరికీ గర్వకారణం. ఏది ఏమైనా ప్రజాస్వామ్యంలో పోరాటాలు హింస లేకుండా, చట్టబద్ధంగా ఉండాలని, కేవలం వ్యక్తుల మార్పు కంటే వ్యవస్థాపరమైన సంస్కరణలే ముఖ్యమని అందరూ గ్రహించాలి. ఆ దిశగా పోరాటాలు చేసే విధంగా యువతకు దిశానిర్దేశం చేయాలి. రాజ్యాంగం ఎంత ఉదాత్తమయినా, ప్రజల్లో రాజ్యాంగబద్ధ ప్రవర్తన, స్వభావం అలవోకగా సమకూరవని, మన దేశ పరిస్థితుల్లోనైతే వాటిని పనిగట్టుకుని నేర్పించాల్సి ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే స్పష్టం చేశారు. భిన్న స్వరాలూ, భిన్న ఆకాంక్షలు మన ప్రజాస్వామ్య వ్యవస్థ సుసంపన్నతకు అద్దం పడుతున్నప్పటికీ, వాటిని సాధించుకోవడానికి తగిన పద్ధతుల్ని మనమే గౌరవించుకోకపోతే ఎప్పటికీ ఫలితాలు రావని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వలన వేగంగా, తేలిగ్గా ప్రజల్ని సమీకరించే, ఆందోళన చేయగలిగే పద్ధతులు అందుబాటులోకి రావడంతో యువత రాజకీయాల పట్ల కొంత ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇది సానుకూల పరిణామం. కానీ తాత్కాలిక ప్రయోజనం కోసం సమీప భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే చర్యలకు యువత పాల్పడకూడదు. ఈ అవగాహనను యువత సాధించగలిగితే కచ్చితంగా మనం యువత భాగస్వామ్యాన్ని రాజకీయాలలోను, పాలనలోను పెద్దఎత్తున పెంచే అవకాశాలుంటాయి. ఆ దిశగా యువతను సన్నద్ధం చేయాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉంది.

గాలిలో దీపం...కార్మికుల సంక్షేమం

రాష్ట్రంలో భవన,ఇతర నిర్మాణ రంగాలకు చెందిన కార్మికుల సంక్షేమం గాలిలో దీపంలా మారింది. లక్షలాది మంది కార్మికులకు భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన నిర్మాణ వ్యయంపై లెవీ (సెస్) నిబంధనల్లో మార్పులతో వారికి తీవ్ర నష్టం కలగనుంది. కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాల్సిన సెస్ నిధులను ప్రభుత్వం దారిమళ్లించటం,వాటిని ఇతర పథకాలు,కార్యక్రమాలకు వినియోగించటమే దీనికి ప్రధాన కారణం.ఫలితంగా భవన,ఇతర నిర్మాణ రంగానికి చెందిన కార్మికులు,ప్రమాదవశాత్తూ గాయపడితేనో,మరణిస్తేనో రావాల్సిన పరిహారం, అందాల్సిన ఆర్థికసాయం అందకుండా పోతుంది.ఇది వారి కుటుంబాలను ఛిన్నా భిన్నం చేస్తుంది.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణాలకు రూ.10 లక్షలు,సహజ మరణాలకు రూ.2 లక్షలకు పెంచి, శాశ్వత,పాక్షిక అంగవైకల్యం తదితర నాలుగు సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్యూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ.నెం.12ను 2025 జూలై 22న విడుదల చేసిన సంగతి విదితమే.

దీన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.డబ్బును దారి మళ్లించేందుకే..జీవో 12 ను తీసుకొచ్చారనేది వారి వాదన.చేసేది మోసమైనా..చట్టబద్దంగా చేయాలని ప్రభుత్వం భావించినట్టుంది. అందుకే కార్మికుల సొమ్మును చట్టబద్దంగానే దారిమళ్లించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేయటం గమనార్హం.నిబంధనల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను వారి కోసమే ఖర్చు చేయాల్సి ఉన్నా...

అందుకు భిన్నంగా ప్రభుత్వం,కార్మిక శాఖ వ్యవహరిస్తుండటం గమనార్హం.సెస్ రూపంలో వసూలైన కోట్లాది రూపాయల నిధులను గుర్తింపులేని ప్రయివేటు బీమా కంపెనీలకు అప్పగించటాన్ని బట్టి సర్కారు ఎవరి వైపు ఉందో అర్థం చేసుకోవచ్చు.ఈ రూపంలో దాదాపు రూ.346 కోట్లను ప్రయివేటుకు కట్టబెట్టటం శోచనీయం.ఆ డబ్బును తిరిగి సంక్షేమ నిధిలో జమ చేయాలంటూ కార్మిక సంఘాలు మొత్తుకుంటున్నా ప్రభుత్వ పెద్దల చెవికెక్కటం లేదు. మరోవైపు ప్రభుత్వం నియమించిన అడ్వజరీ కమిటీ అటకెక్కింది.

ప్రభుత్వానికి అనుకూలమైన సభ్యులను ఆ కమిటీలో నియమించుకుని కార్మికుల ప్రయోజనాలను తుంగలో తొక్కటం ఆ కమిటీ రివాజుగా మారింది.1996 భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టం నిబంధనల ప్రకారం రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు అడ్వయిజరీ కమిటీని నియమించాలి.ఆ కమిటీ నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలి.రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు తమకు ఇష్టమొచ్చినట్టుగా నిధులను ఇతర శాఖలకు దారి మళ్లిస్తున్నాయి.

కార్మికశాఖ అధికారుల వాహనాలు, వారు వాడే ఖరీదైన ఫోన్లు,కొత్తగా నిర్మిస్తున్న కార్మిక శాఖ భవనాలకు కార్మికుల సంక్షేమ నిధిని వినియోగించటం విడ్డూరంగా ఉంది. తమది ప్రజా ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకుంటున్న అధికార పార్టీ పెద్దలు...కార్మికుల సెస్ విషయంలో నోరు మెదపటం లేదు. పారిశ్రామికవేత్త అయిన నేతకే కార్మికశాఖ బాధ్యతలను అప్పగించినప్పటికీ సెస్ గురించి అడగ్గా,ఆయనా స్పందించకపోవటం గమనార్హం. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే నిర్మాణ రంగ కార్మికుల్లో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే ఉంటారు.

కానీ వారి సంక్షేమాన్ని గాలికొదిలేయటమే ప్రజాప్రభుత్వ లక్ష్యమా? అలా వదిలేయటం ద్వారా తెలంగాణ అభివృద్ధి ఎలా సాధ్యమో ఏలికలకే తెలియాలి మరి. సంక్షేమం,అభివృద్ధి అనేవి తమ ప్రభుత్వానికి రెండు కండ్లలాంటివని చెప్పుకునే ప్రభుత్వాధినేతలు... అత్యంత కీలకమైన నిర్మాణ రంగ కార్మికులను గాలికొదిలేయటం శోచనీయం.సర్కారు ఘనంగా చెప్పుకుంటున్న పలు సాగునీటి ప్రాజెక్టులు, భారత్ ఫ్యూచర్ సిటీ, టిమ్స్ ఆస్పత్రులు,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,పోలీస్ స్కూళ్లు,గురుకులాల తదితరాలు భవన నిర్మాణ కార్మికుల చెమట చుక్కలు లేకుండానే నిర్మితమవుతాయా?

అందుకే ప్రముఖ కవి అన్నట్టు...రాళ్లెత్తిన కూలీల గురించి పాలకులు ఆలోచించాలి.వారి సంక్షేమానికి సంబంధించిన సెస్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి.అప్పుడే ప్రజా ప్రభుత్వం అనే పదానికి అర్థం,పరమార్థం ఉంటుంది."



(సేకరణ; ఏనుగులో వీరాంజనేయులు
సీనియర్ జర్నలిస్ట్)

భారతదేశ ఉక్కు మహిళ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
నవంబర్ 19



కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద, కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 109వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్ స్టాప్ వద్ద ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి సమీపంలోని పాఠశాలలో చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. అనంతరం జిహెచ్ ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు కూడా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన విశేష సేవలను, ధైర్యసాహసాలను, దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం ఆమె అందించిన కృషిని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, ప్రజాసేవ పట్ల ఆమెకున్న నిబద్ధత నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల జశ్వంత్ రావు, గూడెపు నాగరాజు, జ్యోతి, కృష్ణవేణి, గండి మల్లేష్ , మేకల మహేష్, కొమ్ము బబ్బు, రాజు, సతీష్, వినయ్ గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు

(జనగామ నవంబర్ 19 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ సేవాదళ్జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి పాల్గొనడం జరిగింది. వీరితో పాటు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్ , సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కటకం ఉదయ్ కుమార్, సేవాదళ్ జిల్లా పట్టణ అధ్యక్షుడు కవిడే శ్రీనివాస్ సేవాదళ్ జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు వీఎ ఇస్మాయిల్ షరీఫ్ జిల్లా కార్యదర్శి మోతే మల్లేశ్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాపోతుల ఉప్పలయ్య సేవాదళ్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దూపటి రాజు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను గెలిపించండి - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నల్ల మాస శ్రీకాంత్ గౌడ్ పిలుపు

(జనగామ నవంబర్ 19 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నల్ల మాస శ్రీకాంత్ గౌడ్ సన్నాహక సమావేశం జరిగింది.తెలంగాణ రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పట్టభద్రులు, యువకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి నల్ల మాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... నేను ఒక బీసీ బిడ్డను, సాధారణ పట్టభద్రుడిని. పట్టభద్రుల కష్టాలు, నిరుద్యోగ యువత బాధలు నాకు తెలుసు. అందుకే మీ ముందుకు వచ్చాను. పట్టభద్రుల ఓటుతో గెలిచి శాసనమండలిలో మీ గొంతుకగా నిలబడతాను. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతాను. పట్టభద్రులు అంటే కేవలం ఓటు వేసేవారు కాదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే శక్తి. మీ ఓటును అమ్ముకోవద్దు, మీ భవిష్యత్తు కోసం ఆలోచించి వేయండి. జనగామ జిల్లా నుంచి నాకు అండగా నిలిచిన అంజయ్యకు, తెలంగాణ రక్షణ సమితి నాయకులకు, పట్టభద్రులందరికీ కృతజ్ఞతలు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో తిరిగి పట్టభద్రులను కలుస్తాను. మీ ఆశీర్వాదంతో గెలిచి మీకు సేవ చేస్తాను.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి నాయకులు, అనంతుల ఆంజనేయులు, మంగ శంకర్, పట్టభద్రులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

IRC సదస్సులో ఎంపీ ఈటల రాజేందర్ ప్రసంగం





హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 19 :

హెచ్ఐసీసీలో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. హైదరాబాద్ గ్లోబల్ వైబ్రంట్ సిటీగా, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. కొంపల్లి, ఎల్బీనగర్, ఆరంఘర్ ఫ్లైఓవర్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్, కూకట్పల్లి, తుర్కయాంజాల్-సాగర్ రోడ్ ఫ్లైఓవర్లు కూడా మంజూరు చేయాలని, హైదరాబాద్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలు ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డితో కలిసి అందజేశామని తెలిపారు. పార్లమెంట్లో రోడ్లపై ఏ ప్రశ్నకైనా గడ్కరీ సమాధానం సంతృప్తినిస్తుందని, ఆయనను కలవడానికి ముందస్తు అపాయింట్మెంట్ అవసరం లేదని, ఆయన ప్రో యాక్టివ్, పాజిటివ్ మినిస్టర్ అని కొనియాడారు. స్వాతంత్రం నుంచి తెలంగాణలో వేసిన దానికంటే ఎక్కువ రోడ్లు ఈ 12 ఏళ్ల బీజేపీ ప్రభుత్వంలో గడ్కరీ నాయకత్వంలో వేశారని, సెంట్రల్ రోడ్ ఫండ్స్, జాతీయ రహదారుల నిధుల్లో ఆయన మద్దతు మరువలేనిదని అన్నారు. ట్రిపుల్ ఆర్కు అనుమతులు ఇస్తే హైదరాబాద్కు ఎంతో లబ్ధి చేకూరుతుందని, IRC కి హైదరాబాద్ వేదిక కావడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ఉందని నమ్మే నాయకుడు ప్రధాని మోదీ అని, గతంలో రోడ్లకు ప్రపంచ బ్యాంకు రుణాలు అవసరమయ్యేవని, ఇప్పుడు లేకుండానే మౌలిక వసతులు పెరుగుతున్నాయని, రైల్వే, విమానాశ్రయ, రోడ్ల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. హైవేల విషయంలో తెలంగాణకు గడ్కరీ అండ ఉండాలని కోరారు.

సంజయ్ బహిరంగ చర్చకు సిద్ధమా

-కోరుట్ల ఎమ్మెల్యే కు సవాల్ విసిరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

తెహెల్కా న్యూస్ నవంబర్ 19



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని గడిబురుజుల స్థలాన్ని వివాదాస్పదం చేసి డబ్బులు దండుకోవాలని చూస్తున్నాడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వా డి కృష్ణారావు అన్నారు ఈరోజు కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని పురాతనమైన గడి ప్రాంతాన్ని కాపాడుతాను అని బహిరంగ ప్రకటన చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు ఒకరోజు 300 అడుగుల దూరంలో నిర్మాణాలు చేయవచ్చు అని మరో రోజు 15 అడుగుల దూరంలో నిర్మాణాలు చేయవచ్చు అని తాను మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశానని ఇలా పూటకో మాట రోజుకు స్టేట్మెంట్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేసే ప్రయత్నం చేస్తూ అవినీతి తో డబ్బులు సంపాదించే ప్రయత్నం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేస్తున్నాడని అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో ఈనాటి వరకు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కానీ ఆయన కొడుకు ఎమ్మెల్యే సంజయ్ గాని చేసిన అభివృద్ధి ఏమీ లేదని కొం డ్రికర్ల వంతెన నిర్మిస్తానని ఎన్నికల సమయంలో బాండ్ కాగితం రాసిచ్చి మోసం చేసిన చరిత్ర మీదని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొండ్రి కర్ల వంతెన నిర్మాణం ప్రారంభించామని త్వరలోనే పూర్తవుతుందని అన్నారు గడి బురుజుల స్థలం అవినీతిపై కోరుట్ల పట్టణంలో ఎక్కడైనా తాము బహిరంగ చర్చకు సిద్ధమని సమయం తేదీ మీరే నిర్ణయించాలని ఎమ్మెల్యే సంజయ్ ని కోరారు బహిరంగ చర్చకు పట్టణ ప్రజలు అధికారులు అందరి సమక్షంలో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామనిఅన్నారు తమపై ఏ ఒక్క అవినీతి ఆరోపణ నిరూపించిన రాజకీయాల నుంచి తాము శాశ్వతంగా తప్పుకుంటామని కృష్ణారావు అన్నారు దయచేసి ఇతరులపై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని దొంగతనం చేస్తూ అదే దొంగ దొంగదొంగ అని అరిచినట్టుగా కలవకుంట్ల విద్యాసాగర్ రావు కల్వకుంట్ల సంజయ్ వ్యవహారం ఉందని అన్నారు వి ఎల్ టి విషయంలో కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం మానుకొని బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వైస్ చైర్మన్ పుప్పాల ప్రభాకర్ ఎంబెర్రీ సత్యనారాయణ పెరుమాళ్ళ సత్యనారాయణ సంఘ లింగం నజీర్ చిట్యాల లక్ష్మీనారాయణ ఆర్ భూమయ్య రిజ్వాన్ రియాజ్ ఎతిరాజ్యం నరసయ్య మరిపెడి జనార్ధన్ నయీమ్ తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

అత్యాచారం, పోక్సో కేసులో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 21,000 జరిమానా

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

రాజేంద్రనగర్లోని అత్యాచారం మరియు పోక్సో చట్టం కింద నమోదైన కేసులను విచారించే ప్రత్యేక కోర్టు (Fast Track Special Court)లో, న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నేడు ఒక నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు ?21,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. అంతేకాకుండా, బాధితురాలికి పరిహారంగా 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) చెల్లించాలని కూడా కోర్టు ఆదేశించింది.

-కేసు వివరాలు:

క్రైమ్ నంబర్ & సెక్షన్లు: క్రైమ్ నంబర్ 1930/2021; ఐపీసీ సెక్షన్లు 366, 376(2)(అ) మరియు పోక్సో చట్టం, 2012లోని సెక్షన్ 3తో పాటు సెక్షన్ 4 (తేదీ: 23.09.2021) సెషన్స్ కేసు నంబర్: S.C. No. 618/2022 దోషి: సుజిత్ రాజ్భర్ అలియాస్ సుధీర్, తండ్రి: భోలా రాజ్భర్, వయస్సు: 26 ఏళ్లు (నేరం జరిగిన సమయంలో 21 ఏళ్లు), వృత్తి: మేస్త్రీ (భవన నిర్మాణ కార్మికుడు), నివాసం: జన చైతన్య ఫేజ్-××, అప్పర్ పల్లి, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా (స్వస్థలం: జైజోర్ గ్రామం ఉ పోస్ట్, సివాన్ జిల్లా, బీహార్ రాష్ట్రం)

-కేసు నేపథ్యం:

23.09.2021న, రాజేంద్రనగర్లోని డైరీ ఫామ్ ప్రాంతానికి చెందిన బాధితురాలి తల్లి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిందితుడు సుజిత్ రాజ్భర్ అలియాస్ సుధీర్, తన 15 ఏళ్ల మైనర్ కుమార్తెతో పరిచయం పెంచుకుని, ఆమెతో సంభాషించడానికి తన మొబైల్ నంబర్ను ఇచ్చాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి తల్లి దండ్రులు ఈ విషయాన్ని ముందుగానే గమనించి ఆమెను మందలించగా, ఆమె సదరు వ్యక్తితో మాట్లాడటం మానేసింది. అయినప్పటికీ, నిందితుడు ఆమెను వెంబడించడం కొనసాగించాడు. డైరీ ఫామ్ ప్రాంతంలోని పొదల దగ్గరకు మైనర్ బాలిక ఒంటరిగా వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని, నిందితుడు ఆమె వద్దకు వచ్చి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు.

-దర్యాప్తు , విచారణ:

ఫిర్యాదు ఆధారంగా, రాజేంద్రనగర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1930/2021 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని 28.09.2021న పట్టుకుని అరెస్టు చేశారు మరియు అతడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. సమగ్ర దర్యాప్తు జరిపి, కీలక సాక్ష్యాధారాలను సేకరించిన తర్వాత, 10.02.2022న గౌరవనీయ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రాసిక్యూషన్ తరపు వాదనలను కోర్టు ముందు సమర్థవంతంగా ఉంచారు. దీని ఫలితంగా నేడు (19.11.2026) నిందితుడికి శిక్ష పడింది.



-ప్రశంసలు:

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు బృందాలను మరియు కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు: దర్యాప్తు అధికారులు: కె. బి. శ్వేత (మహిళా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ - మొదటి దర్యాప్తు అధికారి) కె. కనకయ్య (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ - రెండవ దర్యాప్తు అధికారి). పర్యవేక్షణ: ఆర్. వెంకటేష్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్/స్టేషన్ హౌస్ ఆఫీసర్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్). కోర్టు విధులు & సమన్లు బృందం: వి. కృష్ణయ్య (పి.సి. 5406, కోర్టు డ్యూటీ ఆఫీసర్), శ్రీ వై. నర్సింహ (పి.సి. 5905, సమన్స్), వి. రాజేందర్ (హెడ్ కానిస్టేబుల్ 3874, లైజన్ ఆఫీసర్ - సి.సి.ఎస్, డి.డి. సి.ఎం.ఎస్, హైదరాబాద్) , చందు రెడ్డి (లీగల్ ఆఫీసర్, భరోసా సెంటర్).

మెదక్ క్రికెట్ స్టేడియానికి భారీ శుభవార్త!

-రూ .7.91 లక్షల నిధుల మంజూరులో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కీలక పాత్ర! మెదక్ క్రీడారంగ అభివృద్ధికి మైనంపల్లి రోహిత్ కృషి !

మెదక్ తెహెల్కా న్యూస్ నవంబర్ 19

మెదక్ పట్టణంలోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో 8 టేబుల్ టెన్నిస్ యూనిట్ల కొనుగోలు కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 7 లక్షల 91 వేల నిధులను మంజూరు చేసింది.ఈ మేరకు నవంబర్ 19, 2026న ప్రభుత్వం జీవో నంబర్ 345 జారీ చేసింది.ఈ నిధుల మంజూరులో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కీలక పాత్ర పోషించినట్లు ఆయన కృషిని కొనియాడుతున్నారు. మెదక్ నియోజ కవర్గంలో క్రీడా మౌలిక సదుపాయాల అభి వృద్ధికి, యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు మైనంపల్లి రోహిత్ చేస్తున్న కృషికి ఈ నిర్ణయం మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది.మెదక్ అభి వృద్ధికి నిరంతర కృషి యువతకు అండగా, క్రీడారం



గానికి ప్రోత్సాహంగా!

సాగు బాగుతోనే సుభిక్షమైన తెలంగాణ - సీఎం రేవంత్



హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 19 :

సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు.వ్యవసాయ రంగంలో సేవలు అందించిన ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను సీఎం తన నివాసంలో అందజేశారు. తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఎంపిక చేసిన వారిలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి, పాత్రికేయుడు దిలీప్ రెడ్డి, గిరిజన రైతు లోనావత్ శాంతా బాయి, సేంద్రియ రైతు కె.లావణ్య ఉన్నారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా వ్యవసాయాభివృద్ధికి అందించిన చేయూతపై కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలోన డిపిన వీరనారి ఇందిరమ్మ

-కౌన్సిలర్ బర్రెపూజిత మాజీ చైర్మన్ బర్రె జహంగీర్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

పట్టణ పరిధిలోని23వ వార్డులో దేశ మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుక లను కౌన్సిలర్ బర్రె పూజిత-బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మ న్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజాప్రతినిధులు అత్యం త వైభవంగా,ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బర్రె జహంగీర్ మాజీ మున్సిప ల్ చైర్మన్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నాయకులు,కార్యకర్తల మధ్య జయంతి కేక్ కట్ చేసి ఒకరికొక రు తీపి తినిపించుకుని శుభా కాంక్షలు తెలుప పుతూదేశ ప్రగ తికి,పేదరిక నిర్మూలనకుఇందిరా గాంధీ చేసిన సేవలు అపారమైన వని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ,20 సూత్రాల కా ర్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణ యాలతో దేశా న్ని ప్రగతి పథం లో నడిపిన వీరనారి ఇందిరమ్మ అని స్మరించుకున్నారు. దేశ సమగ్రత,దేశ సమైక్యతకో సం,సార్వభౌమాధికార రక్షణ కో సం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన మ హోన్నత నాయకురాలని కొని యాడారు.ఆమె ఆశయసాధన కు,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 22 వార్డు కౌ న్సిలర్ జాలిగం విగ్నేష్,బండారు రవివర్ధన్,గోపెబాబు,భూషపాక రవి బర్రె నరేందర్, బర్రె క్రాంతి, భూషపాక శివతేజ,బొరిగేం రాధి క మహిళా నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

ఆత్మ కమిటీ ఆలేరు డివిజన్ డైరెక్టర్గా శ్రీరాముల శ్రీనివాస్

తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026



గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న సామా న్య కార్యకర్తనైన నన్ను గుర్తించి, ఆత్మ ఆలేరు డివిజన్ డైరెక్టర్గా నియమించిన రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల య్యకి హృదయపూర్వక ధన్య వాదాలు తెలియజేశారు. ఒక సామాన్య చేనేత కార్మికుడి నైన నా సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ పదవికి న్యాయం చేస్తూ రైతులు,చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తాను.నా నియామకానికి సహకరించిన పార్టీ ఆలేరు మార్కెట్ వైస్ చైర్మ న్ పీఏ. ఎజాస్,ఆత్మ కమిటీ యాదగిరిగుట్ట డివిజన్ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్, ఆలేరు డివి జన్ చైర్మన్ పిక్కా శ్రీనివాస్,మం డల పట్టణ అధ్యక్షులు గంధమ ల అశోక్,కట్టెగోమ్ముల సాగర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,కౌన్సిల ర్లు మారెమ్మ మార్కువస్తం ఆం జనేయులు, మల్లెల సరిత,శ్రీకాం త్ జూకంటి సంపత్ జెట్ట నీరజ సిద్ధులు,కో ఆప్షన్ సభ్యులు చింతకింది మురళి,మీ విజయ్ కుమార్, గుత్తా సమంత రెడ్డి, సీనియర్ నాయకులకు, శ్రేయోభి లాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు.తెలియజేశారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

-నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

భువనగిరి పట్టణంలో మాజీ ప్ర ధానమంత్రి,దివంగత నేత ఇంది రా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భువనగిరి ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి మున్సి పల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్,పీసీసీ డెలిగేట్ తంగళ్ళ పల్లి రవికుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మ న్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమా ర్ మాట్లా డుతూ..ఇందిరాగాంధీ మహిళలకు,పేదలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన నాయకురా లని అన్నారు. దేశాన్ని ముందుకు నడిపించడంలో ఆమె చూపిన ధైర్యం, నాయకత్వం ప్రతిమహిళ కు ఆదర్శమని చెప్పారు. ఇందిరమ్మ చూపిన మార్గంలో భువనగిరి పట్టణ అభివృద్ధి కో సం,పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసా గించడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమా ర్ మాట్లాడుతూ..ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలు ఎన్న టికీ మరువలేనివని అన్నారు. పేదల సంక్షేమం కోసం,దేశ సమ గ్రత కోసం ఆమె తీసుకున్న నిర్ణ యాలు నేటికీ దేశానికి ఆదర్శమ ని చెప్పారు.ప్రతి కాంగ్రెస్ కార్యక ర్త ఆ స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి అబ్జ ర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ పట్టణ కౌన్సిలర్లు,సుమయ్య తభాసుమ్మమ్ షఫీక్ అహ్మద్ గంజి శ్రీవాణి,ఎండీ బురాన్,బెం డే లాలరాజ్ గుర్రాల శ్రీను,పడిగే ల ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, మహిళా నాయకు లు మైనార్టీ నాయకులు, తదిత రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.



భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి వద్ద పుర్రె ఎముకలు తగలబడ్డ చోట లభించడం నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్య క్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ తో ఏరియా ఆసుపత్రి సందర్శించి మౌలిక వసతులు,రోగులతో మా ట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ ఏరియా సూపర్డెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రి వద్ద పుర్రె ఎముకలు బయటపడడం ఆసుపత్రి వెనుక భాగంలో మృతదేహాలను ఇక్క డే దహనం చేస్తున్నారా నివాసా ల మధ్యలో ఆసుపత్రి ఉండగా ఇక్కడ ఎలా ఎందుకు దహనం చేస్తూనారు అనీ ప్రశ్నించడం జరిగింది. అదేవిదంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, సిబ్బంది మరి యు మందుల కొరత వల్ల రోగు లు ఇబ్బందులు పడుతున్నట్లు వారికి సమస్యలపై దృష్టి కేంద్రీక రించి మరొక్కసారి ఇలాంటి సం ఘటన జరగకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకు లు ఏలే చంద్రశేఖర్, తుమ్మలము రళీధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జెనెపల్లి శ్యాంసుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు యాదిరెడ్డి, అచ్చన్న,మేడి కోటేష్,మంగు నర సింహా రావు, సోమ నరసయ్య, కౌ న్సిలర్లు వంగేటి సుచరిత,భోజన శారద,బెల్లంకొండ కిరణ్,కోల్లోజు శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శు లు రాళ్లబండి కృష్ణచారి, ఉడత భాస్కర్,బట్టు క్రాంతి,నామోజీ రాజు, నానంచర్ల స్వప్న,కొలిచి లీమా మల్లికార్జున్, నాగ రాజు, ఎంగి సాయి ప్రసాద్,ఎదగాని సంతోష్, పెంటబోయిననాగరాజు గాయపాక పృథ్వి, ఎంగి ప్రేమలత బొల్లారం మధు,రావుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

30,31 వార్డులకు సంబంధించిన నూతన చేయూత పెన్షన్లమంజూ రు పత్రాలను అందించిన కౌన్సి లర్లు Md.లయిక్ అహ్మద్,సుమ య్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

పహాడి నగర్ లోని ఉర్దూ మీడి యం స్కూల్లో 30,31 వార్డులకు సంబంధించిన నూతన చేయూ త పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడం జరి గింది.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడు తూ...నిన్న ఏకే ప్యాలె స్ ఫంక్షన్ హాల్ లో శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చేయూత పెన్ష న్లు ప్రారంభించుకోవడం జరిగిం దని, మిగతా మంజూరు పత్రాల ను ఈరోజు వార్డులలో లబ్ధిదా రులకు అందించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం,వారి అభివృద్ధి కొర కు పాటు పడుతున్నారని అన్నారు. భువనగిరి నియోజకవర్గానికి 5 వేల పైచిలుకు చేయూత పెన్షన్లు మంజూరు కాగా,అందులో పట్ట ణానికి 835 చేయూత పెన్షన్లు మంజూరు చేయించిన శాసన స భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వారు ధన్యవా దాలు తెలి పారు.ప్రతి పేదవాడు సొంత ఇంట్లో ఉండాలని ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అందిస్తున్నారని, వారి నాయకత్వాన్ని రాబోయే రోజుల్లో బలపరచాలని, 2029 లో జరగబోయే ఎన్నికల్లో మరొక సారి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించా లని,పేద ప్రజల బాగు కోసం ని రంతరం తపిస్తున్న అనిల్ కుమా ర్ రెడ్డికి మనమందరం అండగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి. మజహర్ పాల్గొని మాట్లా డుతూ..పగలు, రాత్రి అనక శ్రమిస్తూ నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా ముందు కు తీసుకువెళు న్నారని అన్నారు రాబోయే కాలంలో నియోజక వ ర్గం మరింత అభివృద్ధి చెందు తుందని, కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తాయని,రాబోయే రోజుల్లో మన మందరం కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి అండగా ఉండాల్సిన అవ సరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గోలి నరేందర్,మాజీ కౌన్సిలర్ ఎం.డి.షఫీక్ అహ్మద్,మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ ఎం.డి.షరీఫ్,కాంగ్రె స్ పార్టీ నాయకులు ఎం.డి.మ న్సూర్,బానోతు సంతోష్ నాయ క్,బానోతు జ్యోతి,అహ్మద్ బబ్బు బానోతు భర్గవ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సిటీ కమిషనరేట్, గోల్కొండ జోన్, టోలీచౌకీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏసీబీకి చిక్కారు



అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

18.11.2026న రాత్రి సుమారు 21:40 గంటలకు, హైదరాబాద్ సిటీ కమిషనరేట్, గోల్కొండ జోన్, టోలీచౌకీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ (నిందిత అధికారి) ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. హోటల్ యాజమాన్యంపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఉండటానికి మరియు ఆన్లైన్ ఫుడ్ ఆర్డర్ల కోసం కేఫ్టేరియాను ప్రతిరోజూ నిర్ణీత సమయం (01:00 గంటలు) దాటి అదనంగా మరో గంట పాటు నడుపుకోవడానికి అనుమతించేందుకు, ఆయన ఫిర్యాదుదారుని వద్ద మొత్తం రూ. 40,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, మిగిలిన మొత్తమైన రూ. 20,000ను తీసుకుంటుండగా ఆయన పట్టుబడ్డారు. దీనికి ముందు, 31.10.2026న, సదరు అధికారి ఈ అనుకూలతను కల్పించేందుకు నెలకు రూ. 50,000 లంచం ఇవ్వాలని ఫిర్యాదుదారుని కోరారు. అప్పుడు రూ. 20,000 తీసుకున్న ఆయన, మొదటి నెలకు రూ. 10,000 రాయితీ ఇచ్చి, మొత్తం లంచం మొత్తాన్ని రూ. 40,000గా నిర్ణయించారు. నిందిత అధికారి వద్ద నుంచి లంచం సొమ్ము రూ. 20,000ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, ఈ దాడి సమయంలో ఆయన వద్ద ఎటువంటి లెక్కా పత్రాలు లేని రూ. 1,80,000 నగదు కూడా లభించింది; ఈ నగదును ఆయన నాలుగు వేర్వేరు కవర్లలో దాచి ఉంచారు. తద్వారా, నిందిత అధికారి తన హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అసమం జసంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహిం చారు. దీనితో, నిందిత అధికారిని అరెస్టు చేసి, నాంపల్లిలోని 'ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసులు' (SPE & ACB Cases) విచారించే గౌరవనీయులైన మొదటి అదనపు ప్రత్యేక న్యాయ మూర్తి (I Addl. Spl. Judge) ముందు హాజరుప రిచారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగు తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

-టోల్ ఫ్రీ నంబర్: 1064

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదిం చవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదిం చవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించ బడింది. ఫిర్యాదుదారుని పేరు మరియు ఇతర వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్

-నూతన వధువులకు మరియు ఇరువర్గాల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు!



తెహెల్కా న్యూస్ నవంబర్ 19

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జీకే ఫంక్షన్ హాల్ లో అబ్దుల్ రహీం ఎన్నారై ప్రథమ పుత్రుడు అబ్దుల్ రాషద్ సమ్రాన్ వివాహమునకు జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్ పాల్గొని నూతన వధూవరుల కు మరియు ఇరువర్గాల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా నూతన వైవాహిక జీవితంలో అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వీరి కుటుం బాలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు ఉండాలని, నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆశీర్వదిస్తూ, నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆశీర్వదిస్తూ, వివాహానికి విచ్చేసిన బంధుమిత్రులకు, పుర ప్రముఖులకు వివాహ శు భాకాంక్షలు తెలుపుతూ, ఇట్టి కార్యక్రమంలో ఇస్మాయిల్ ఖాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నిర్మల్ పట్టణ అధ్యక్షులు, షేక్ మజర్, మహమ్మద్ ఫజసియుద్దీన్ ఎన్నారై, మహమ్మద్ ఫసివుద్దీన్ ఎన్నారై, షేక్ సోహెబ్ మునిసిపల్ ఉపాధ్యక్షులు, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ మహమ్మద్ మోకిత్, పిల్లి శ్రీనివాస్ చిలువేరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల పోస్ట్ మెట్రిక్ సంక్షేమ హాస్టల్ నుసందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత.



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు సంస్థకార్యదర్శి వి.మాధ వి లత భువనగిరి పట్టణంలోని బాలికల పోస్ట్ మెట్రిక్ సంక్షేమ హాస్టల్ ను సందర్శించి, హాస్టల్ లోని బాలికలకు మహిళా సాధి కారిక హక్కులు, రాజ్యాంగం, ప్రా థమిక హక్కులు,విధులు, న్యా య సేవ అధికార చట్టం ద్వారా ప్రజలకుఉచితన్యాయసహాయం సలహా,బాధితులకు పరిహారం, లోక్ అదాలత్ ద్వారాకేసుల పరి ష్కారం మొదలగు సేవలు ఉం. టాయని తెలియచేసారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిని లక్ష్మి, న్యాయ సహాయ న్యాయవాది సి.హెచ్.సరిత, వి ద్యార్థినులు పాల్గొన్నారు. అదేవి దంగా బాలసదన్ ను కూ డా సందర్శించి,బాలికల వసతి, సంక్షేమం అంశాలపై అడిగి తెలు సుకొని,బాలికల పాఠశాల విద్య, ఆరోగ్యం, సంక్షేమం అంశాలపై సూపరింటెండెంట్ కు తగిన సూచనలు చేసారు.

బిఆర్ఎస్ పార్టీ పట్టణ,మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన

-కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో దగ్ధం.



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చి 1000 రోజులు పూర్తి అయిన కూడా ఇచ్చిన 420 హామీలను 100రోజులలో పూర్తి చేస్తాం అని అధికారం లోకి వచ్చి హామీ లను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నందు కునిర సనగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను బిఆర్ ఎస్ పార్టీ పట్టణ మరియుమండ ల పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయ డం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణ మండల పార్టీ

టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మండల్ కాంగ్రెస్ నాయకులు



తెహెల్కా న్యూస్ నవంబర్ 19

దేశ ప్రథమ మహిళా ప్రధాని, ఉక్కు మహిళ, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ పక్షాన మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించిన టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచ్ సుధాకర్ సార్ గారు మాజీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు టేక్మాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల కిషోర్ ఉప సర్పంచ్ శంకరయ్య NSUI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి సర్పంచులు సంగమేశ్వర్ గౌడ్ లతా శ్రీనివాస్ రెడ్డి అవినాష్ సాయిబాబా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజు ధనరం నర్సింహా రెడ్డి AMC వైస్ చైర్మన్ సత్యనా రాయణ మాజీ సర్పంచ్ పాపయ్య మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మజార్ మాజీ వైస్ ఎంపీపీ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు శ్రీధర్ పంతులు పెంటయ్య నాగరాజు విష్ణువర్ధన్ మాజీ ఎంపిటిసి రవి తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఐక్యత, సమగ్రతను నిలబెట్ట డంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసిన ధైర్యశాలి మన ఇందిరా గాంధీ . గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని అసమానతలను తగ్గించి, బ్యాంకులు ఇతర రంగాల జాతీయీకరణ, హరిత మరియు శ్వేత విప్లవాలు, రాజా భరణాల రద్దు లాంటి కీలక సంస్కరణలు ప్రవేశ పెట్టి, గుత్తాధిపత్యాలను నివారించే ప్రత్యేక చట్టాలను అమలు చేసి దేశ ఆర్థిక గమనాన్ని మార్చడంలో ఇందిరాగాంధీ పాలన నేటికి చిరస్మరణీయం.

యాదగిరిగుట్టలో అపశ్రుతి.వైట్ పెండల్ టెంట్ కూలి 10 మంది భక్తులకు గాయాలు



తెహెల్కా న్యూస్ భువనగిరి 19-11-2026

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో గురువారం అప శ్రుతి చోటుచేసుకుంది. కార్తీకోత్స వ వేడుకల కోసం కొండపైన ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదవ శాత్తు వైట్ పెండల్ టెంట్ కుప్ప కూలింది. ఈ ఘటనలో 10మంది భక్తులకు గాయాలయ్యాయి. కార్తీక మాస వేడుకలను పురస్క రించుకుని ఆలయ ఉత్తర మాడ వీధుల వద్ద భక్తుల సౌకర్యార్థం సిబ్బందిభారీ టెంట్లువేస్తున్నారు. ఈ క్రమంలో టెంట్ నిర్మాణానికి ఉపయోగించే ఇనుప రాడ్లు అ దుపుతప్పి ఒక్క సారిగా అక్కడే ఉన్న భక్తులపై పడ్డాయి. ఊహించని ఈ పరిణామంతో భక్తులు భయాం దోళనలకు గుర య్యారు.వెంటనే అప్రమత్తమైన ఆలయ సిబ్బంది, స్థానికులు రాడ్ల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. ఈ ప్రమాదం లో గాయపడిన పది మంది భక్తు లను చికిత్స నిమిత్తం హుటా హుటిన భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బయో బిటుమెన్‌తో సుస్థిర రహదారులు - ITPL వినూత్న ప్రయోగం

-త్రిస్సూర్ ఎక్స్‌ప్రెస్‌వేలో బయో PMB వినియోగం
- పర్యావరణహిత రోడ్ల నిర్మాణంలో ముందడుగు

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 19 :

సంప్రదాయ పెట్రోలియం ఆధారిత బిటుమెన్‌కు ప్రత్యామ్నాయంగా బయో బిటుమెన్ వినియోగం రోడ్ల నిర్మాణంలో కీలక మార్పు తీసుకొస్తోంది. వరి గడ్డి, లిగ్నిన్, వృక్ష నూనెలు, వ్యవసాయ వ్యర్థాలు, కలప వ్యర్థాలు, చెరకు మొలాసిస్ వంటి పునరుత్పాదక వనరుల నుంచి తయారయ్యే ఈ పదార్థం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, కర్బన ఉద్గారా లను తగ్గిస్తుంది.వ్యవసాయ వ్యర్థాలను విలువైన నిర్మాణ పదార్థంగా మార్చడం, సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించడం, తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ఫ్లెక్సిబిలిటీ, పగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెంచడం బయో బిటుమెన్ ప్రధాన ప్రయోజనాలు. ఈ దిశలో ఇండియన్ ఆయిల్ టోటల్ ప్రైవేట్ లిమిటెడ్ (ITPL) - IOCL & టోటల్ ఎనర్జీస్ 50:50 జాయింట్ వెంచర్ – మరో ముందడుగు వేసింది. 2G ఇథనాల్ తయారీలో లభించే అవశేష లిగ్నిన్ ఆధారంగా తయారు చేసిన బయో PMB (Bio Polymer Modified Bitumen) ను ITPL, సెకురా సంస్థతో కలిసి త్రిస్సూర్ ఎక్స్‌ప్రెస్‌వేలో రహదారి నిర్మాణానికి వినియోగిం చింది. పర్యావరణ పరిరక్షణతో పాటు నాణ్యమైన, సుస్థిరమైన రహదారుల నిర్మాణానికి వినూత్న పరిష్కా రాలు అందించడమే ITPL లక్ష్యం. ఈ ప్రయోగంలో ITPL సీబీఓ డాక్టర్ పంకజ్ కుమార్ జైన్, డీఎం అరవింద్ చందపోల, SZM అరుబింద్ శశీంద్రన్ పాల్గొన్నారు.



కోదాడలో 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం

-విశ్వశాంతి, ప్రజల సుఖశాంతుల కోసం 93వ మహాయాగ మహోత్సవం....
-లోక కల్యాణమే ధ్యేయంగా మహాయాగం....
-అయుత చండీ, అతిరుద్రం, సీతారామ పట్టాభిషేకానికి సర్వం సిద్ధం.....
-శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ.....

కోదాడ ,నవంబర్ 19(తెహెల్కా న్యూస్)

కోదాడ పట్టణంలోని వంటిపులి గోపయ్య మైదానంలో నవంబర్ 20వ తేదీ శుక్రవారం నుంచి డిసెంబర్ 6వ తేదీ ఆదివారం వరకు 'శ్రీ కృష్ణ కాలచక్రం 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. యాగశాల వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ ప్రముఖులతో కలిసి స్వామీజీ మాట్లాడి మహాయాగ వివరాలను వెల్లడించారు. విశ్వశాంతితో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండా లని, అతివృష్టి, అనావృష్టి లేకుండా నిరంతరం



ప్రజలందరూ పాడిపంటలతో, సుఖశాంతులతో ఉండటమే ఈ మహాయాగం ముఖ్య ఉద్దేశమని స్వామీజీ పేర్కొన్నారు. ఈ మహాయాగంలో విష్ణు పంచాయతనం, అయుత చండీ, అతిరుద్రం, మహా సౌర, మహాగణపతి, లక్ష్మీనారాయణ, సుదర్శన యాగాలు, కోటి కుంకుమార్చనలు, కోటి దీపోత్సవం, చతుర్వేద పూర్వక రామాయణ, భాగవత హవనాలు మరియు శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం వంటి విశేష క్రతువులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తు లందరూ పెద్ద సంఖ్యలో యాగంలో పాల్గొని తీర్థప్ర సాదాలు, అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ యజ్ఞం పరిపూర్ణంగా, దిగ్విజయంగా జరిగేందుకు ప్రజలందరూ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత కోసం ఆత్మబలిదానం చేసిన ఇందిరమ్మ

-జయంతి సభలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు

తెహెల్కా న్యూస్ నవంబర్ 19

తన దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వను అని నినదించి ఆత్మబలిదానం చేసిన గొప్ప నాయకురాలు దివంగత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కొనియాడారు శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలోకృష్ణారావు మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రేరేపిత కలిస్తాన్ ఉగ్రవాదులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసి మత కల్లోలం రేపి దేశంలో ముఖ్యంగా పంజాబ్లో శాంతి భద్రతల సమస్య సృష్టించారని ఆనాటి ఆ సీమాంతర ఉగ్రవాదానికి సవాల్ విసిరిన శ్రీమతి గాంధీ తన దేహం ముక్కలైన నా దేశాన్ని ఐక్యంగా ఉంచుతాను అన్నారని కానీ కొద్ది రోజులకే ఆ ముష్కరుల చేతుల్లో గాంధీ తనువు చాలించారని అన్నారు ఇందిరాగాంధీ పరిపాలనా కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకొ చ్చారని ముఖ్యంగా బ్యాంకుల జాతీయ కరణ రాజభ రణాల రద్దు 20 సూత్రాల అమలు కార్యక్రమం దళితులు గిరిజనులు ఆదివాసీలకు బలహీన వర్గాలకు ఇల్లు భూములు తదితర ఎన్నో సౌకర్యాలు కల్పించాలని విద్యా వైద్య సదుపాయాలతో పాటు ప్రోగ్రాం వన్ అణ్ణు పరీక్ష నిర్వహించి భారత సత్త ప్రపంచానికి చాటిచెప్పిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ పు పాల ప్రభాకర్ ఏం బేరి సత్యనారాయణ పెరుమాండ్ల సత్యనారాయణ సంఘు లింగం నజీర్ చిట్యాల లక్ష్మీనారాయణ ఆర్ భూమయ్య రిజ్వాన్ రియాజ్ ఎతిరాజ్యం నరసయ్య మరి పెళ్లి జనార్ధన్ నైన్ తో ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా డాక్టర్ బి.ఎస్. రావు మెమోరియల్ క్రీడా పోటీలు ప్రారంభం

-విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలకం: ఉప్పల్ సీఐ రామలింగారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19 తెహెల్కా న్యూస్ :

శ్రీ చైతన్య పాఠశాల హబ్సిగూడ-2 క్యాంపస్ (నారాయణగూడ జోన్) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఎస్. రావు మెమోరియల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల వ్యవస్థాప కులు డాక్టర్ బి.ఎస్. రావు జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి హాజరయ్యారు. తొలుత డాక్టర్ బి.ఎస్. రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, అనంతరం క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, రంగురంగుల బెలూన్లను గాలిలోకి వదిలి పోటీలను లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్వీయ క్రమ శిక్షణ, సమన్వయం, నాయకత్వ లక్షణాలు, ఉన్నత వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నారాయణగూడ జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్



నూర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న హబ్సిగూడ-2 పాఠ శాల బృందాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్ర మాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. జోన్ రీజనల్ ఇన్‌ఛార్జ్ వెంకటేష్ బండి మాట్లాడుతూ విద్య అనేది మేధస్సుతో పాటు శారీరక దృఢత్వాన్ని కూడా పెంపొందించాలని, విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కీర్తి కోన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. జట్టుకృషి, పట్టుదల, క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యమని, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల బ్యాండ్ వాయిద్యాల నడుమ నాలుగు హౌస్‌ల విద్యార్థులు నిర్వహించిన క్రమశి క్షణాయుతమైన మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం క్రీడా జ్యోతి రిలే, జ్యోతి ప్రజ్వలన, క్రీడాకారుల ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వ హించారు. విద్యార్థులు ప్రదర్శించిన సామూహిక కవాతు, మాస్ డ్రిల్స్, లయబద్ధమైన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రాథమిక ట్రాక్ ఈవెంట్లతో క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు పుల్లారావు, రాజేంద్ర ప్రసాద్, డీన్ నాగరాజు, ఐపీఎల్ ఇన్‌ఛార్జ్ వెంకటేష్ గుప్తా, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సరస్వతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి, కుమారుడు భరత్ సాయి రెడ్డి వివాహానికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ శుభకార్యానికి విచ్చేసి ఆశీస్సులు అందించాలని ఆత్మీయం గా ఆహ్వానించారు.

బిజినెస్

ప్రైవేట్ బైక్ ట్యాక్సీలకు అనుమతించాలని రాష్ట్రాలను కోరిన గడ్కరీ



అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వ్యక్తిగత (నాన్-ట్రాన్స్‌పోర్ట్) మోటార్‌సైకిళ్లను కూడా ప్యాసింజర్ ట్యాక్సీలుగా నడిపేందుకు అనుమతించాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్ 2025"ను అమలు చేయాలని ఆయన సూచించారు.ఢిల్లీలో బుధవారం నిర్వహించిన 'రైడ్' కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగించారు. ఈ అంశంపై ఇప్పటికే అన్ని రాష్ట్రాల రవాణా కమిషనర్లతో చర్చించామని, తమ రాష్ట్రాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తాను ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలు కూడా రాశానని వెల్లడించారు. కేంద్రం జారీచేసిన ఈ మార్గదర్శకాలను ప్రస్తుతం రాజస్థాన్ మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేస్తోందని, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు పాక్షికంగా అమలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నిర్ణయం వల్ల భారీస్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. "పేదరికం, నిరుద్యోగ సమస్యలు అన్నిచోట్లా ఉన్నాయి. ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా ఉపాధి అవకాశాలను మనం ఎందుకు కల్పించకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సేవలను దేశవ్యాప్తంగా అనుమతిస్తే, డెలివరీ సర్వీసులతో కలిపి దాదాపు 15 నుంచి 20 కోట్ల మందికి జీవనోపాధి లభిస్తుందని అంచనాలు ఉన్నట్లు ఆయన వివరించారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత ద్విచక్ర వాహనాలను షేర్డ్ ప్రయాణాలకు అనుమతించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. దీనివల్ల ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం తగ్గడమే కాకుండా, సామాన్యులకు తక్కువ ధరకే ప్రయాణ సౌకర్యం లభిస్తుంది. ప్రస్తుతం రాపిడో, ఉబర్ వంటి బైక్-ట్యాక్సీ ఆపరేటర్లు పలు రాష్ట్రాల్లో నియంత్రణ పరమైన అనిశ్చితిని ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్గదర్శకాలను అమలు చేస్తే, వాటి కార్యకలాపాలకు చట్టపరమైన స్పష్టత లభిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంటుంది.

ఆ బగ్ వల్లే అంత గందరగోళం.. మైక్రోసాఫ్ట్ వైఫల్యాన్ని ఒప్పుకున్న సత్య నాదెళ్ల



ఇటీవల మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల్లో తలెత్తిన భారీ ప్రపంచవ్యాప్త అంతరాయంపై ఆ సంస్థ సీఈవో సత్య నాదెళ్ల విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో యూజర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఈ సమస్యను ముందే నివారించడంలో తాము మరింత మెరుగ్గా పనిచేసి ఉండాల్సిందని ఆయన అంగీకరించారు. సీఎన్‌బీసీతో మాట్లాడిన ఆయన.. సాఫ్ట్‌వేర్‌లో నిద్రాణంగా ఉన్న ఒక బగ్ ఒక్కసారిగా నిర్దిష్ట యూజర్ ట్రాఫిక్‌ను ఎదుర్కోవడంతోనే ఈ వ్యవస్థ కుప్పకూలిందని స్పష్టం చేశారు.టెస్టింగ్ ప్రక్రియలోనే ఇలాంటి లోపాలను గుర్తించడంలో విఫలమయ్యామని, ఒక చిన్న లోపం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు తీసుకుని ఉండాల్సిందని నాదెళ్ల పేర్కొన్నారు. గత వారం తొలుత ఔట్‌లుక్‌లో మొదలైన ఈ అంతరాయం.. ఆ తర్వాత క్రమంగా టీమ్స్, కోపైలట్, మైక్రోసాఫ్ట్ 365, షేర్‌పాయింట్, వన్‌డ్రైవ్ వంటి కీలక సేవలన్నింటికీ పాకింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులు దాదాపు ఒక రోజుకు పైగా సేవలందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రాథమిక నివేదికల ప్రకారం ఈ ఏడాది మొదట్లోనే సిస్టమ్‌లోకి ప్రవేశించిన ఈ సాఫ్ట్‌వేర్ బగ్‌తో పాటు, విపరీతమైన ట్రాఫిక్, సర్వర్ సామర్థ్యం తగ్గడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని తేలింది. అయితే దీని వెనుక ఎలాంటి సైబర్ దాడి ఆనవాళ్లు లేవని సంస్థ స్పష్టం చేసింది.

ఒక్క రాత్రిలో 4,250 మంది కోటీశ్వరులు.. ఆంత్రోపిక్ ఐపీవోతో కాసుల వర్షం!



కృత్రిమ మేధ (ఏఐ) సృష్టిస్తున్న సంపద సిలికాన్ వ్యాలీ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రికార్డులను తిరగ రాస్తోంది. ప్రముఖ ఏఐ మోడల్ 'క్లాడ్' మాతృసంస్థ ఆంత్రోపిక్ పబ్లిక్ ఇష్యూ (ఐపీవో) ద్వారా ఏకంగా 4,250 మంది ఉద్యోగులు రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా మారిపోయారు. కంపెనీలో పనిచేస్తున్న సుమారు 70 శాతం మంది సిబ్బంది ఒక్క దెబ్బతో కోట్ల రూపాయల సంపదకు అధిపతులయ్యారు. నాస్‌డాక్‌లో లిస్టింగ్‌కు సిద్ధమైన ఈ సంస్థ ఒక్కో షేరు ధరను అంచనాలకు మించి 83 డాలర్లు (సుమారు రూ.7,745)గా నిర్ణయించింది.సంస్థలోని మొత్తం 5,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దాదాపు 80 శాతం మంది, అంటే సుమారు 4,250 మంది ఉద్యోగుల వద్ద ఉన్న స్టాక్ ఆప్షన్ల విలువ ఈ ఐపీఓతో కనీసం 1 మిలియన్ డాలర్లు (రూ.9.3 కోట్లు) దాటింది. వీరిలో దాదాపు 1,200 మందికి పైగా ఉద్యోగుల సంపద 10 మిలియన్ డాలర్లు (రూ.93 కోట్లు) దాటింది. తొలినాళ్లలో చేరిన 50 మంది ఉద్యోగుల ఈక్విటీ విలువ 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ.930 కోట్లు) మార్కును అధిగమించింది. సంస్థ ఏడుగురు సహ వ్యవస్థాపకులు తమ వాటాల నుంచి 3.38 మిలియన్ల చొప్పున షేర్లను విక్రయించారు. దీంతో ఒక్కొక్కరి ఖాతాలోకి దాదాపు రూ.2,600 కోట్లు (280 మిలియన్ డాలర్లు) చొప్పున చేరాయి. ఏడుగురు వ్యవస్థాపకులకు కలిపి మొత్తం రూ.18,300 కోట్లకు (1.96 బిలియన్ డాలర్లు) పైగా సమకూరింది. మరోవైపు కంపెనీ మొత్తం 980 మిలియన్ షేర్లను విక్రయించి ఏకంగా రూ.7.6 లక్షల కోట్లు (81.3 బిలియన్ డాలర్లు) సమీకరించింది.

ఇంటిపేరు వల్లే విమర్శలు.. పరుగులతో గౌరవం సంపాదించాడు: తనయుడు ఆర్యవీర్‌పై సెహ్వాగ్



ప్రముఖుల సంతానం అనే కారణంతో ఎదురయ్యే విమర్శలను ఎవరూ ఆపలేరని, అయితే మైదానంలో భారీ పరుగులు సాధించడం ద్వారానే తన కుమారుడు ఆర్యవీర్ క్రికెట్ ప్రపంచంలో తగిన గౌరవాన్ని సంపాదించుకున్నాడని భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. ఇటీవల ఒమన్‌లో జరిగిన ఏసీసీ పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను భారత్ కైవసం చేసుకోవడంలో ఆర్యవీర్ సెహ్వాగ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వీరేంద్ర సెహ్వాగ్ మాట్లాడుతూ... తన కుమారుడి ప్రతిభపై హర్షం వ్యక్తం చేశాడు. "భారత్ ఆసియా అండర్-19 ట్రోఫీ సాధించడంలో, ముఖ్యంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఆర్యవీర్ రాణించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. అతడు కేవలం పరుగులు చేయడమే కాకుండా, భారీ స్కోర్లు సాధించాడు. క్రికెట్‌లో గౌరవం దక్కాలంటే పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాల్సిందేనని నేను ఎప్పుడూ వాడితో చెబుతుండేవాడిని. ఈ టోర్నీలో ఆర్యవీర్ అదే చేసి చూపించాడు" అని సెహ్వాగ్ పేర్కొన్నాడు. ఇంటిపేరు చూసి విమర్శించే వారికి మైదానంలో ఆటతీరుతోనే సమాధానం చెప్పాలని, ఇప్పుడు ఆర్యవీర్ తన ప్రతిభను ప్రపంచానికి చాటాడని వీరూ వ్యాఖ్యానించాడు. తన కుమారుడు భవిష్యత్తులో కూడా దేశ ప్రజల ప్రేమాభిమానాలను పొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ టోర్నమెంట్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ 5 మ్యాచ్ లలో 90.25 సగటుతో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో కలిపి మొత్తం 361 పరుగులు సాధించాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును సొంతం చేసుకున్నాడు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో పాకిస్థాన్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ తేడాతో చివరి బంతికి ఛేదించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను ముద్దాడింది. ఈ కీలక మ్యాచ్‌లో ఆర్యవీర్ 58 పరుగుల బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయానికి బలమైన పునాది వేశాడు.

'టైమ్ 100 నెక్స్ట్-ఇండియా' జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును దక్కించుకున్నాడు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న 100 మంది అసాధారణ యువ నాయకులు, ఎదుగుతున్న ప్రతిభావంతులతో ప్రతిష్ఠాత్మక 'టైమ్' పత్రిక రూపొందించిన తొలి 'టైమ్ 100 నెక్స్ట్ - ఇండియా' జాబితాలో వైభవ్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా యువ బ్యాటర్‌ను ఆకాశానికెత్తుతూ ఒక ప్రత్యేకమైన నోట్‌ను రాశారు. వైభవ్ మారుతున్న నవ భారతానికి అసలైన ప్రతీక అని కొనియాడారు. మైదానంలో బ్యాట్ పట్టుకుని వైభవ్ బంతిని బాదుతున్నప్పుడు, విభిన్నంగా ఆలోచించే వారికే భవిష్యత్తు సొంతమని గుర్తుచేస్తాడని ఆయుష్మాన్ పేర్కొన్నారు. అతడు కేవలం క్రీడా విస్మయం మాత్రమే కాదని, అంతకుమించి ఎంతో విశిష్టమైన వ్యక్తిత్వమని ప్రశంసించారు. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడని, ఏడాది వ్యవధిలోనే రికార్డు స్థాయి ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడని గుర్తుచేశారు. ప్రతిభ అనేది ఎక్కడి నుంచైనా పుట్టుకొస్తుందని చెప్పడానికి వైభవ్ ప్రయాణమే నిదర్శనమని, అతడి విజయాలు కోట్ల మంది భారతీయులకు పెద్ద కలలు కనే ధైర్యాన్ని ఇస్తాయని ఆయుష్మాన్ కొనియాడారు.

స్పోర్ట్స్

సిరాజ్‌ను అందుకే తుది జట్టు నుంచి తప్పించాం.. కోచ్ కోటక్ వివరణ!



న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను తుది జట్టు నుంచి తప్పించడంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టతనిచ్చాడు. సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలర్ అయినప్పటికీ, పిచ్ పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నాడు. ఇందులో ఎలాంటి తప్పిదం లేదని అతడు గట్టిగా సమర్థించుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన కోటక్.. పేసర్ల ఎంపిక, జట్టు కూర్పు వెనుక ఉన్న వ్యూహాలను వివరించాడు. అనుభవజ్ఞుడైన సిరాజ్‌ను ఈ మ్యాచ్‌లో పక్కనపెట్టడం తప్పు కాదని కోటక్ స్పష్టం చేశారు. "నా దృష్టిలో ఇది ఏమాత్రం తప్పుడు నిర్ణయం కాదు. జట్టు యాజమాన్యం పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి బలాబలాలను అంచనా వేసి అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను బరిలోకి దించింది. ఇటీవల సిరాజ్ శ్రీలంకలో ఆడిన పరిస్థితులు వేరు, ఇక్కడి పరిస్థితులు వేరు. సిరాజ్‌కు ఎలాంటి సమస్యా లేదు. ఇది కేవలం పరిస్థితుల ఆధారంగా తీసుకున్న నిర్ణయం మాత్రమే" అని పేర్కొన్నారు. బేసిన్ రిజర్వ్ పిచ్‌పై దట్టమైన గడ్డి ఉండటం వల్ల వేగం, సీమ్, స్వింగ్ రాబట్టగల కాంబినేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ఇద్దరు సీమ్ బౌలర్లు, ఇద్దరు స్పిన్ బౌలర్లు అవసరమనే ఉద్దేశంతోనే ఈ పేస్ దాడిని ఎంచుకున్నామన్నారు.

తమిళ సినిమాలో విలన్ రోల్ రూమర్స్‌పై గోపీచంద్ టీం క్లారిటీ

టాలీవుడ్ హీరో గోపీచంద్ ఒక తమిళ సినిమాలో ప్రతినాయకుడి పాత్ర (విలన్) పోషించనున్నాడంటూ వస్తున్న వార్తలను ఆయన బృందం ఖండించింది. ఇవి పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేస్తూ బుధవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళ స్టార్ హీరో సూర్య తదుపరి చిత్రంలో గోపీచంద్ విలన్‌గా నటించబోతున్నాడని, ఈ పాత్ర కోసం భారీ పారితోషికం కూడా ఆఫర్ చేశారని కొన్ని కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో గోపీచంద్ టీం స్పందిస్తూ "మా హీరో గోపీచంద్ ఓ తమిళ చిత్రంలో విలన్‌గా నటిస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. మీడియా, సోషల్ మీడియా హ్యాండిల్స్ ఇలాంటి తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని కోరుతున్నాము" అని ఆ ప్రకటనలో పేర్కొంది. గోపీచంద్ ప్రాజెక్టులకు సంబంధించిన ఏ అధికారిక సమాచారాన్నైనా తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారానే తెలియజేస్తామని తెలిపింది. గోపీచంద్ తన కెరీర్ ఆరంభంలో 'జయం', 'నిజం', 'వర్షం' వంటి విజయవంతమైన చిత్రాల్లో ప్రతినాయకుడిగా నటించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత హీరోగా స్థిరపడి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయన సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో 'భారత వర్ష: సాగా ఆఫ్ శుల' అనే చారిత్రక యాక్షన్ చిత్రంతో పాటు, 'సింగ' అనే మరో యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తూ బిజీగా ఉన్నాడు.



పెళ్లైనా కానట్టుగా నటించే కపుల్స్ కథ 'Mr&Mrs ఆఫీస్'



ఆ మధ్య తమిళంలో 'ఆఫీస్' అనే ఒక సిరీస్ రూపొందింది. వివిధ భాషల్లో అనువాదమైంది. ఆ సిరీస్ లో 'ఇందు' పాత్రలో నటించిన ' స్మేహా మణిమేఘలై' యూత్ మనసులు దోచేసింది. చక్కని కనుముక్కుతీరుతో ఆకట్టుకుంటుంది. నటన పరంగా కూడా మంచి మార్కులు కొట్టేసింది. అలాంటి ఈ బ్యూటీ నుంచి వచ్చిన మరో సిరీస్ 'వీతీడవీతీం ఆఫీస్'. జగన్ భాస్కరన్ నిర్మించిన ఈ సిరీస్ కి అబ్దుల్ కబీజ్ దర్శకత్వం వహించాడు. 100 ఎపిసోడ్స్ గా రూపొందిన ఈ సిరీస్ నుంచి, ఈ బుధవారం 4 ఎపిసోడ్స్ వదిలారు. జియో హాట్ స్టార్ లో ప్రతి బుధవారం కొత్త ఎపిసోడ్స్ రానున్నాయి. కథ విషయానికి వస్తే .. అరవింద్ – ఐశ్వర్య ప్రేమించి పెళ్లి చేసుకుంటారు. పేరెంట్స్ వైపు నుంచి మద్దతు లేకపోవడం వలన, ఇద్దరూ ఆ కుటుంబాలకు దూరమవుతారు. ఒక చిన్న రూమ్ రెంట్ కి తీసుకుని, అద్దె కట్టలేక అవస్థలు పడుతుంటారు. కన్నవాళ్లకు తాను సాయం చేస్తున్న విషయం తెలియకుండా అరవింద్, కన్నవాళ్లకు తన కష్టం చెప్పుకోకుండా ఐశ్వర్య ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి పరిస్థితులలో అరవింద్ ఆఫీస్ లోనే ఐశ్వర్య జాబ్ సంపాదిస్తుంది. అయితే ఒకే కుటుంబానికి సంబంధించినవారికి గానీ, బంధువులకు గాని జాబ్ ఇవ్వడం ఆ సంస్థ చైర్మన్ చంద్రబోస్ కి ఎంతమాత్రం ఇష్టం ఉండదు. అందువలన తాము భార్యాభర్తలమనే విషయం ఆఫీసులో తెలియకుండా అరవింద్ – ఐశ్వర్య జాగ్రత్తపడతారు. తమ ఇద్దరికీ ఎలాంటి సంబంధం లేదన్నట్టుగా ఆఫీసులో నటించడానికి వాళ్లు ఎలాంటి అవస్థలు పడతారు? చివరి వరకూ వాళ్లు ఆ నిజాన్ని దాచగలిగారా లేదా? అనేది మిగతా కథ. చూస్తుంటే ఈ సిరీస్ కూడా దూసుకుపోయేలానే కనిపిస్తోంది మరి

తెలుగు సినిమాలకు దూరం కావడంపై క్లారిటీ ఇచ్చిన నటి శ్రీలీల

గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంపై వస్తున్న ప్రచారానికి నటి శ్రీలీల తెరదించింది. తాను టాలీవుడ్‌కు దూరం కాలేదని, తన చదువు వల్లే కొత్త సినిమాలు అంగీకరించలేకపోయానని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన 'ఓం' (ఓ.ఎం: ఆపరేషన్ మోల్) చిత్ర ప్రీరిలీజ్ వేడుకలో పాల్గొన్న ఆమె, ఈ మేరకు స్పష్టతనిచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం రెండేళ్ల పాటు మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చిందని శ్రీలీల తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్ కోసం ముంబయిలోని డీవై పాటిల్ యూనివర్సిటీలో తాను ప్రత్యక్షంగా హాజరు కావడం తప్పనిసరి కావడంతో, కొత్త చిత్రాల షూటింగ్‌లకు సమయం కేటాయించలేక పోయానని వివరించింది. ఆ సమయంలోనే తాను 'ఓం' సినిమాకు మాత్రమే సంతకం చేశానని పేర్కొంది. మెడిసిన్ తప్ప తెలుగు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉండటానికి మరే ఇతర కారణాలు లేవని తేల్చిచెప్పింది.ఇదే సమయ ంలో తన కెరీర్, సినిమాల ఎంపికపై కూడా శ్రీలీల మాట్లాడింది. "చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణాన్ని మొదలుపెట్టాను. కెరీర్ తొలిరోజుల్లో సినిమాల ఎంపిక విషయంలో నాకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదు. వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముం దుకు వెళ్లాను. కొన్ని సినిమాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది" అని వివరించింది. ధనుష్ కథానాయకుడిగా నటించిన 'ఓం' చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో శ్రీలీల చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. మెడికల్ బాధ్యతలు పూర్తి కావడంతో ఆమె త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో తెలుగు తెరపై సందడి చేయనుంది.



కష్టాలు తట్టుకుని నిలబడిన నిజమైన హీరో కాంతారావు: తమ్మారెడ్డి

తెలుగు తెరపై జానపద కథానాయకుడిగా కాంతారావు ఒక వెలుగు వెలిగారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత స్థానంలో తన ప్రత్యేకతను చాటుకున్న కాంతారావు, సాంఘిక .. పౌరాణిక చిత్రాలలోను ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగా నష్టపోయిన ఆయన, తన చివరి రోజులలో ఆర్థికపరమైన ఇబ్బందులను చూశారు. ఆ సమయంలో టీవీ సీరియల్స్ చేస్తూ, ముందుకు వెళ్లారు. అలాంటి కాంతారావును గురించి 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ్మారెడ్డి భరద్వాజ ప్రస్తావించారు. కాంతారావుగారు కథానాయకుడిగా ఒక ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత తన పేరు చెప్పుకునే స్థాయికి ఆయన ఎదిగారు. ఎన్టీఆర్ – ఏఎన్నార్ ఇద్దరితోను సఖ్యతగా ఉంటూ, వాళ్లిద్దరి సినిమాలలోనూ నటించారు. ఎన్నో భారీ విజయాలను అందుకున్నారు. నిర్మాతగా కొన్ని సినిమాలు ఆయనకి నష్టాలు తెచ్చిపెట్టాయి. అందువలన ఆయన చాలా ఇబ్బందులు పడ్డారు పాపం. ఒక స్థాయిలో డబ్బును .. హోదాను చూసిన కాంతారావు, ఆ తరువాత ఆర్థికపరమైన ఇబ్బందులను తట్టుకుని నిలబడటం అంత తేలికైన విషయం కాదు" అని అన్నారు. "కాంతారావుగారు సినిమాలను నిర్మించడం వలన నష్టాలు చూడవలసి వచ్చింది. సాధారణంగా అలాంటి పరిస్థితులలో ఇండస్ట్రీలో గౌరవం తగ్గుతూ ఉంటుంది. అలాంటి సన్నివేశాలను ఫేస్ చేయడం ఒక స్థాయి వ్యక్తులకు అంత తేలికైన విషయం కాదు. అలాంటి పరిస్థితులను అధిగమిస్తూ .. తాను ముందుకు వెళుతూ .. కుటుంబాన్ని నెట్టుకురావడం నిజంగా చాలా గొప్ప విషయమేనని చెప్పాలి. తెరపైనే కాదు .. జీవితంలో చివరి నిమిషం వరకూ ఆయన పోరాడుతూనే వచ్చారు. అందువలన కాంతారావుగారు చాలా ధైర్యవంతుడు అనే అంటాను" అని తన మనసులోని మాటను చెప్పారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com